# వాళ్ళింటికి వెళ్ళొద్దు

గుమ్మంలోని కామాక్షిని చూస్తూనే వనజ మొహం విప్పారింది.

"రండ్రండక్కయ్యా....ఏంటి చాన్నాళ్ళకి వచ్చారు! దారి తప్పి ...చ్చారా?" అంటూ సాదరంగా కామాక్షిని ఆహ్వానించింది వనజ.

"అబ్బే....దారి తప్పిరావడం కాదు. దారి వెతుక్కుంటూ వచ్చాను ...ంది కామాక్షి గదిలోకి అడుగుపెడ్తూ.

"నువ్వు భలేగా మాట్లాడతావక్కా——" అంటూ 'ఫాట్'మని ...పుమీద ఒక్కటిచ్చింది వనజ.

ఆ దెబ్బకి కామాక్షి ముందుకి తూలి సోఫాలో పడింది.

"అదేం కూర్చోడం అక్కా....సరిగ్గా కూర్చో...." అంది వనజ ...మాక్షిని విచిత్రంగా చూస్తూ.

"నేనేం కావాలని ఇట్లా కూర్చోలేదు. నువ్వు హుషారుపుట్టి నా ...పు మీదొక్కటిచ్చావుగా. అందుకే ముందుకు తూలి సోఫాలో పడ్డాను.... ...హి" మొహమాటంగా నవ్వుతూ అంది కామాక్షి సోఫాలో సర్దుకుని ...ర్చుంటూ. వనజ కామాక్షి పక్కన కూర్చుంది.

కాస్సేపు వాళ్ళిద్దరూ ఆ మాటా ఈ మాటా మాట్లాడుకున్నారు. ...ట్లాడుతున్నప్పుడు హుషారు పుట్టినప్పుడల్లా వనజ కామాక్షి వీపుమీద ...ాట్‌మని ఇస్తుంటే కామాక్షి నేలమీద బోర్లాపడిపోతుంది. మళ్ళీ వనజ ...మాక్షిని లేవనెత్తి సోఫాలో కూర్చోబెట్టుంది.

"మీ ఇంట్లో ఇంకో సోఫాగానీ, కుర్చీగానీ లేదా?" కామాక్షివిక్క... మొహం వేస్తూ అంది.


"లోపల గదిలో ఉన్నాయ్ ఏం?" అడిగింది వనజ.

"ఏం లేదు....అది తెచ్చుకుని నీ ఎదురుగా కూర్చుందామని....

మరి నువ్వు నావీపు బద్దలు గొడుతున్నావు కదా" అంది కామాక్షి పక్కగది లోకి వెళ్ళి కుర్చీ తెచ్చుకోడం కోసం లేచి నిలబడ్తూ.

"భలేగా మాట్లాడతావక్కా....ఇన్నాళ్ళ తరువాత కలిశాం ఆ మాత్రం హుషారుని తట్టుకోపోతే ఎలా!....అ!!...." అంటూ కామాక్షి చేయిపట్టి లాగి పక్కన కూర్చోబెట్టుకుని వీపుమీద "గుభీ" మని ఒక్క గుద్దు గుద్దింది.

"వామ్మోయ్...." అంది కామాక్షి కించిత్తు బాధగా.




"పో అక్కా పెద్ద బడాయి" చిలిపిగా నవ్వుతూ అంది వనజ.

"పోనీ నేనిహ ఇంటికెళ్ళిపోనా!" పాలిపోయిన మొహంతో అంది కామాక్షి.

"అప్పుడే ఎక్కడికి వెళ్తావ్!....కాస్త టిఫిన్ తిని కాఫీతాగి వెళ్ళు...." అంది వనజ చెయ్యెత్తి కామాక్షి వీపుమీద కొట్టబోతూ.

కామాక్షి ఆమె చరుపును అతి లాఘవంగా తప్పించుకుని విజయ గర్వంతో నవ్వింది.

ఇంతలో "ఊ....య్...." అని పెద్దమోత వినిపించింది.

"మీ ఇంటి దగ్గర ఫ్యాక్టరీ ఏదైనా ఉందా. సైరన్ మోగుతుంది" అడిగింది కామాక్షి

వనజ కామాక్షివంక కళ్ళు చిట్లించి చూసింది.

"అది నీకు ఫ్యాక్టరీ సైరన్‌లా వినిపించిందా?....చక్కని వేణుగానంలా వినబడ్డం లేదూ?...."

"లేదే....అచ్చు ఫ్యాక్టరీ సైరన్‌లాగానే వినిపిస్తుంది."

వనజకి కోపం వచ్చింది.

"నీ చెవులకి ఏదో అయ్యిందక్కా—మరోసారి సరిగ్గా విను.... అది ఫ్యాక్టరీ సైరన్‌కాదు! మా పాప ఏడుస్తుంది....అదేడుస్తుంటే అచ్చు వేణువు ఊదినట్టు కిహాయ్మగా లేదూ?"

కామాక్షి నాలుక కొరుక్కుంది.

"అర్రె!....మీ పాప ఏడుస్తుందా!....ఇందాక సరిగ్గా వినలేదు.... అవును....నిజంగానే మీ పాడుస్తుంటే వేణువు ఊదినంత మధురంగా ఉంది...." మొహమాటపడ్తూ అంది కామాక్షి.

"ఇప్పుడు దార్లో పడ్డావక్కా...." సంతోషంగా వీపుమీద ఫెడీల్మని ఒక్కటిచ్చింది వనజ.

కామాక్షి మళ్ళీ బోర్లాపడిపోయింది.

"ఉండక్కా....అది నిద్ర లేచినట్టుంది — దాన్ని తీసుకొస్తాను నువ్వే చూద్దువుగాని అదెంత ముద్దొస్తుందో!...." అంటూ లోపలికి వెళ్ళి వాళ్ళ పాపని ఎత్తుకుని తీసుకొచ్చింది వనజ,

కామాక్షి లేచి సోఫాలో కూర్చుంది.

"చూడక్కా....మా పాపని ఎప్పుడో చూశావు....ఇప్పుడెలా ఉందో చూడు! అప్పటికంటే ముద్దుగా లేదూ?" కామాక్షి పక్కనకూర్చుని పాపని ఒళ్ళో కూర్చోబెట్టుకుంటూ అంది వనజ.

కామాక్షి పాపవంక చూసింది.

దానికి నాలుగేళ్ళుంటాయి. జుట్టంతా ఎర్రగా పీచుపీచులా ఉంది— కళ్ళలో పుసులు....ముక్కునుండి చీమిడి కార్తుంది.

"ఏంటలా చూస్తున్నావ్?—మా పాపెలా ఉంది? ఉత్సాహంగా వీపుమీద గుద్దుతూ అడిగింది.

"మీ పాపా?....బాగుంది బాగుంది....అంతా నీ పోలికే...." అంది కామాక్షి ఇబ్బందిగా.

"ఆంటీకి ముద్దియ్యమ్మా...."

"ఇప్పుడెందుకులే దాన్ని ఇబ్బంది పెట్టడం?" పాప చీమిడి ముక్కుని భయం భయంగా చూస్తూ అంది కామాక్షి.

"దానికిబ్బందేముంది?....దానికి ముద్దుపెట్టుకోవడం అంటే ఎంత ఇష్టమో!!.... పెట్టుపాపా....ఆంటీకి ముద్దుపెట్టు."

పాప కామాక్షి మీదికి ఎగబాకి మొహం అంతా ముద్దులు పెట్టింది. కామాక్షి పాప మొహంవంకపరిశీలనగా చూసింది. ఇప్పుడు పాపముక్కు క్లీన్‌గా ఉంది.

కామాక్షి కెవ్వున అరిచి చెంగుతో మొహం తుడుచుకుని వనజవైపు చూసి ఇబ్బందిగా నవ్వింది.

"ఇంతుందో లేదో దీనికెన్ని తెలివితేటలనుకున్నావు?....మనం అఆ అంటే అది ఇఈ అంటుంది....మనకంటే అలా ముందుంటుంది___".

వాళ్ళ పాప తెలివితేటల గురించి ఒకటేఇదిగా చెప్పుకుపోసాగింది వనజ.

"దీనికి డ్యాన్సుకూడా బాగావచ్చు....అడమ్మా....డాన్సాడు___థై....థకత్తై___తద్దిమి తై___తాకడదికడతై___" వనజ హుషారుగా అనసాగింది.

పాప నేలమీద కప్పలా అటూ ఇటూ గెంతింది కామాక్షి తలపట్టుకుంది. వనజ తనవంక చూసినప్పుడు మాత్రం డాన్సు బాగా చేస్తున్నట్టు కళ్ళెగురవేసి తలూపుతుంది మెచ్చుకుంటున్నట్లు.

"చూశావా ఎంచక్కా డాన్సు చేస్తుందో?....దీనికి భరతనాట్యం నేర్పించుదామని అనుకుంటున్నా ...మరేమో దీని చిలిపితనం గురించి చెప్పనా?___

వాళ్ళ పాప గురించి మరో గంటసేపు గొప్పలు చెప్పేసరికి కామాక్షి బుర్ర తిరిగి సోఫాలోంచి మధ్యాని నేలమీదికి పడిపోయింది.

ఒక వారం తరువాత కామాక్షి తమ ఇంటికి వచ్చింది కాబట్టి తను కూడా వాళ్ళింటికి వెళ్ళకపోతే బావుండదని వనజ పాపని పని పిల్లకి అప్పగించి కామాక్షి ఇంటికి బయలుదేరింది.

"రారా....వనజా....రా....నువ్వెప్పుడు మా ఇంటికి వస్తావా అని ఎదురుచూస్తున్నా—" ఆదరంగా ఆహ్వానించింది వనజని కామాక్షి.

ఇద్దరూ కాస్సేపు ఆ మాటా ఈ మాటా మాట్లాడుకున్నారు.

తరువాత సడెన్‌గా అంది కామాక్షి.

"సరేగానీ.... నీకో విషయం తెల్సా ?"

"ఏంటి ?" ఉత్సాహంగా అడిగింది వనజ.

"మేం కుక్కని పెంచుతున్నాం పోయిన్సారి నేను మీ ఇంటికొచ్చినపుడు నువ్వు మీ పాప గురించి చెప్పావుగా నేను మా కుక్కని గురించి చెప్తాను యేం ?" హుషారుగా అంది కామాక్షి.

దెబ్బకి వనజ మొహం పాలిపోయింది.

"టామీ" కామాక్షి గట్టిగా పలిచింది.

ఆ పిలుపు వినగానే టామీ అనబడే గజ్జికుక్క తోకూపుకుంటూ గదిలోకి వచ్చింది.

"చూశావా మా టామీ ఎంత ముద్దొస్తుందో ?! అవును కదూ ?" వనజ భుజాలుపట్టి కుదుపుతూ అడిగింది.

"అవును హి అవునవును హిహి" వనజ మొహమాటంగా నవ్వుతూ అంది.

"అదలా తోకూపుతుందంటే అర్థం తెల్సా అది చాలా సంతోషంగా ఉందన్నమాట"

"అవునా ?!" ఆశ్చర్యంగా చూస్తూ మెచ్చుకుంటున్నట్లు కళ్ళెగరేసింది వనజ.

"దీని అమ్మేమో బుల్‌డాగ్.... సనత్‌నగర్‌లో ఉంటుంది దీని నాన్నేమో ఆల్సేషియన్ హిమాయత్ నగర్‌లో ఉంటుంది. ఆ రెంటికీ పుట్టింది చాలా ముద్దొస్తుంది కదూ ?" కళ్ళు తిప్పుతూ చెప్పింది కామాక్షి.

వనజ ఏడుపు మొహం పెట్టి నవ్వింది. ఇంతలో టామీ ఎగిరి గంతేసి వనజ ఒళ్లో కూర్చుంది.

"అలా ఒళ్ళో కూర్చుందంటే నిన్ను బాగా లైక్ చేస్తుందన్న మాట! సరేగానీ కాస్త చీర పైకెత్తు అది నీ పిక్కల్ని పళ్ళు దిగకుండా రక్తం రాకుండా, నెప్పెట్టకుండా కరుస్తుంది అలా ఏకుక్కైనా కరవగలదా?"

వనజ బిక్క మొహం వేసింది.

"ఊఁ త్వరగా చీర పైకి లాగు లేపోతే దానికి కోపం వచ్చి నిజంగా కండ పీకుతుంది."

వనజ భయపడి కామాక్షి చెప్పినట్టుగా టామీ చేత పిక్కమీద కరిపించుకుంది.

"దానికి దొంగాట కూడా వచ్చు ఇంటికొచ్చినాళ్ళతో దొంగాట ఆడ్తుంది నువ్వు పరిగెత్తి దాన్ని ముట్టుకోమరి లేపోతే కండూడ లాగేస్తుంది"

అలా కంగారు పెట్టి వనజని పరుగులు పెట్టించింది. ఆ తరువాత ఆమెని కూర్చోబెట్టి టామీ తెలివితేటల గురించీ, చలాకీతనం గురించీ అందంగా మొరగడం గురించీ రెండు గంటలు చెప్పింది కామాక్షి. ఆ దెబ్బకి వనజ మూర్ఛపోయింది. కామాక్షి విజయ గర్వంతో నవ్వింది.

(వినేవాళ్ళకి బోర్ కొడ్తుందో లేదో అన్నైనా గమనించకుండా కొందరు తమ పిల్లల తెలివితేటల గురించీ పెంపుడు జంతువుల గురించీ తెగ సుత్తేస్తారు. అలాంటి వాళ్ళ ఇంటికి వెళ్తే సెటప్ అయిపోతారు జాగ్రత్త.-రచయిత)

7)